01ATP28F_01ATP28F.qxd 28-11-2024 PM 11:16 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 29 నవంబర్ 2024 పేజీలు : 04

30న రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేమకల్లులో పర్యటన

- రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్
- రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు
- జిల్లా ఎస్‌పి జగదీష్

హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్‌పి, అధికారులు

నేమకల్లు ఆలయాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్‌పి

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 28 ప్రభాతవార్త

ఈ నెల 30వతేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామానికి రానున్నారని ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం నేమకల్లు గ్రామంలో హెలిప్యాడ్ స్థలాన్ని, ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ లబ్దిదారుల గృహాలను, నేమకల్లు శ్రీఆంజనేయస్వామి దేవాలయాన్ని, నేమకల్లులో గ్రామసభ నిర్వహించే ప్రాంతాన్ని పరిశీలించి సంబంధిత ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులతో జిల్లా ఎస్‌పి జగదీష్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టడం జరుగుతోందని ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పకడ్బంధీగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. సిఎం పర్యటన కోసం పటిష్ట బందోబస్తు మిగతా 4 లో...

జిల్లాకు మరిన్ని పరిశ్రమలు తీసుకురావడమే లక్ష్యం

- వెయ్యి హెక్టార్ల భూమి ఉంటే చాలు..పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చు - అనంతపురం, కడప, కర్నూల్ జిల్లాలు పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం
- ప్రజాప్రతినిధులు అందించే లేఖలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి చర్యలు తీసుకోవాలి - జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్‌శాఖామంత్రి టిజి భరత్

జ్యోతిరావుపూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్‌పి, సమావేశంలో మాట్లాడుతున్న మంత్రులు, కలెక్టర్, ఎస్‌పి

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 28 ప్రభాతవార్త

జిల్లాకు మరిన్ని పరిశ్రమలు తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని జిల్లాఇన్‌చార్జ్‌మంత్రి, రాష్ట్రపరిశ్రమలు, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖామంత్రి టిజి భరత్ స్పష్టం చేశారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో గురువారం జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ సమావేశాన్ని జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి టిజి భరత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థికప్రణాళిక, వాణిజ్యపన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖామంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా పరిషత్‌చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఎంఎల్‌సి శివరామిరెడ్డి, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, జిల్లా ఎస్‌పి జగదీష్, తదితరులు పాల్గొన్నారు. ముందుగా మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పి తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి టిజి భరత్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాకు మరిన్ని పరిశ్రమలు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బ్రాండ్ అంబాసిడర్ అని ఆయన ఇమేజ్ ఆధారంగా పారిశ్రామికవేత్త లను రాష్ట్రానికి తీసుకరావడం జరుగుతుందన్నారు. జిల్లాలో భూ లభ్యత ఎక్కువగా వుందని తద్వారా ఇక్కడికి మరిన్ని పరిశ్రమలు తీసుకురావచ్చన్నారు. వెయ్యి హెక్టార్ల భూమి వుంటే చాలు పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చని ఆ దిశగా పరిశ్రమల ఏర్పాటుకు తాము చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతపురం, కర్నూల్, కడప జిల్లాల్లో ఎక్కువ భూమి అందుబాటులో వుందన్నారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పారిశ్రామిక పాలసీ చాలా ఉత్తమంగా వుందని ఇది భారతదేశంలోనే అత్యుత్తమ పాలసీ అన్నారు. ఎక్కువ ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలకు మరిన్ని ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కూడా పేరొందిన పరిశ్రమలతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటుకు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఎన్ని ఎక్కువ వీలైతే అన్ని ఎక్కువ పరిశ్రమలు తెప్పించేందుకు పరిశ్రమలశాఖ మంత్రిగా తాను కృషిచేస్తానని, దేశంలోనేతొలిసారిగా రాష్ట్రంలో ఎస్కో అకౌంట్‌ని ప్రవేశపెట్టామన్నారు. జిల్లాలో లాజిస్టిక్ హబ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వచ్చే ఐదు ఏళ్లలో ఖచ్చితంగా 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజాప్రతినిధులు అందించే లేఖలకుఅత్యధిక ప్రాధాన్యత ఇచ్చి వాటిని పరిష్కరించడంపై దృష్టి సారించాలని, అది అధికారుల బాధ్యతన్నారు. ఆ లేఖలపై తీసుకున్న చర్యలకు సంబంధించి ప్రజా ప్రతినిధులకు సైతం వివరాలను స్పష్టంగా తెలియచెప్పాలన్నారు. సమీక్షలో దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు నమోదు చేసుకుని వాటికి సంబంధించి తీసుకున్న చర్యలను ప్రజాప్రతినిధులకు తెలపాలన్నారు. ఆ సమస్యల పరిష్కారంపై తాము కూడా దృష్టి సారించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం ద్వారా అవసరమయ్యే అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇన్‌చార్జ్ మంత్రి టిజి భరత్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌ఒ ఏ.మలోల, సిపిఒ అశోక్‌కుమార్, జిల్లా వ్యవసాయశాఖాధికారి ఉమామహేశ్వరమ్మ, జెడ్‌పి సిఇఒ వెంకటసుబ్బయ్య, హౌసింగ్ పిడి శైలజ, డ్వామా పిడి సలీంబాష, ఐసిడిఎస్ పిడి బిఎన్ శ్రీదేవి, హారికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, పశుసంవర్ధకశాఖ జెడి వెంకటస్వామి, ఆర్టీసి ఆర్‌ఎం సుమంత్ ఆర్.ఆదోని, డిపిఒ నాగరాజునాయుడు, హెచ్‌ఎల్‌సి ఎస్ఇ రాజశేఖర్, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ సిఇ నాగరాజు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఇ విశ్వనాథరెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, గ్రౌండ్‌వాటర్ డిడి తిప్పేస్వామి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, డిటిడబ్ల్యుఒ రామాంజినేయులు, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్‌కుమార్, డిసిఒ అరుణకుమారి, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, డిఎంహెచ్‌ఒ డాక్టర్ ఈబి.దేవి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఎన్‌టిఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్, డిఇఒ ప్రసాద్‌బాబు, వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్, ఎంఎల్‌ఏలు కాలవ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబు, దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, బండారు శ్రావణిశ్రీ

సమావేశంలో మాట్లాడుతున్నఎంఎల్‌సి శివరామిరెడ్డి ,జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ,హాజరైన అధికారులు

సమాజంలో మార్పునకు శ్రీకారం చుట్టిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే

- ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు నడవాలి
- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

జ్యోతిబా పూలే విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, ప్రజా ప్రతినిధులు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త

మహాత్మాజ్యోతిబా పూలే 134వ వర్ధంతి సందర్భంగా గురువారం అనంతపురం నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉన్న జ్యోతిభాపూలే విగ్రహానికి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, నగర పాలక సంస్థ మేయర్ వసీం, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఏపిఎస్ ఆర్‌టిసి కడప జోనల్ చైర్మన్ పూల నాగరాజు, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, డిఆర్‌ఒ ఏ.మాలోల, తదితరులు పాల్గొని జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. సమాజంలో మార్పు తెచ్చిన, స్ఫూర్తి నింపిన వ్యక్తులను స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. అణగారిన వర్గాలను సమాజంలో వేరుచేసి చూస్తున్న రోజుల్లోనే మహాత్మాజ్యోతిబా పూలే సమాజంలో మార్పులను తీసుకురావాలని పూలే తను, తన భార్యతో మాత్రమే తన మొట్టమొదటి మిగతా 4 లో...

రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్‌ని కలిసిన మాజీ మంత్రి పల్లె, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం ఆర్‌డిటి విశ్రాంతిభవనంలో ఉన్న విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్‌నిని మాజీ మంత్రి డా.పల్లె రఘునాథరెడ్డి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ.. సత్యసాయి జిల్లాలో విద్యాభివృద్ధికి తగిన సహకారం ఇవ్వాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటీ కోన శశిధర్‌ని కోనాశశిధర్‌ని కోరారు. అలాగే పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరించారు. సత్యసాయి జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అక్రమంగా డిప్యూటేషన్‌పై వచ్చిన వారిని అక్కడ నుంచి బదిలీ చేసి, ఆ స్తానంలో అర్హులైన వారిని నియమించాలన్నారు. ఈ సందర్భంగా తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ప్రిన్సిపల్ సెక్రెటరీ హామీ ఇచ్చారు.

విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్‌కి పుష్పగుచ్చం అందజేస్తున్న మాజీ మంత్రి పల్లె, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ →

బీటీపీకి భూములు ఇచ్చిన రైతులకు పరిహారం ఇవ్వండి..

- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

అనంతపురం, నవంబర్ 28, ప్రభాతవార్త బ్యూరో

కళ్యాణదుర్గం జీవనాడి బీటీపీ కాలువ కోసం భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించి వారిని ఆదుకోవాలని కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రత్యేకంగా మంత్రులకు విజ్ఞప్తి చేశారు. గురువారం అనంతపురంలో జరిగిన జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ కళ్యాణదుర్గం మున్సిపాలిటీకి తాగునీటి కోసం శాశ్వత పరిస్కారం చూపాలని, పంచాయతి రహదారుల కోసం మరింత నిధులు మంజూరు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతల అభివృద్ధికి కృషి చేయాలని, కళ్యాణ్ దుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఆసుపత్రిలో రోగులకు అవసరమైన బెడ్ కవర్లు, దుప్పట్లు, బీపీ చెకప్ మిషన్ లు అందుబాటులోకి తేవాలని ఆయన కోరారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో ఉన్న కరణం చిక్కప్ప, మోడల్ పాఠశాలలకు భోజనము ఇతర సౌకర్యాలు కల్పించేందుకు అక్షయ ఫౌండేషన్ వారికి ఇచ్చి విద్యార్థులను ఆదుకోవాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు జిల్లా సమీక్ష సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు టీజి భరత్ ,ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ కు ప్రత్యేకంగా విన్నవించారు.

రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పయ్యావుల కేశవును సన్మానిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

ప్రభుత్వం మెడలు వంచేందుకు ప్రజలు సన్నద్ధం కండి

- రైతుల కోసమా.. వ్యాపారుల కోసమా ఈ ప్రభుత్వం
- మద్దతు ధరకు పంటను కొనుగోలు చేయలేరా..
- ఎరువుల వ్యాపారుల దోపిడీని అరికట్టంలో అధికారుల వైఫల్యం
- అనంత వెంకటరామిరెడ్డి విమర్శ

అనంతపురం సిటీ, నవంబర్ 28 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రభుత్వ మెడలు వంచేదుకు ప్రజలు సిద్ధం కావాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో అతివృష్టి, అనావృష్టి కారణాల వల్లరైతాంగం పూర్తిగా నష్టపోయిందన్నారు. నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు పని చేయాల్సిన కూటమి ప్రజా ప్రతినిధులు వారి స్వలాభాల కోసం వ్యాపారాల కోసం పరిమితం అవుతున్నారు తప్పా రైతుల గురించిపట్టించుకున్న పాపాన పోలేదన్నారు. మరోవైపు అధికారులు కూడా వాస్తవ పరిస్థితులకు భిన్నంగా పంట నష్టాన్ని అంచన వేసి పంపించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో జగన్ సీఎంగా ఉన్నప్పుడు ఇలాంటి పరిస్థితులు వస్తే ఇన్‌పుట్ సబ్సిడి, భీమా అందించే వారని, నేడు అందుకు భిన్నంగా మాటలకే చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పరిమితిమైందని విమర్శించారు. అదే విధంగా రైతులకు పెట్టుబడి సాయంగా గతంలో సీఎంగా జగన్ ఉన్న సమయంలో రూ.13500 అందిస్తే అన్నదాత సుఖీభవ ద్వారా 20వేలు అందిస్తామని హామీ ఇచ్చిన కూటమి నేతలు ఆరు నెలలు గడుస్తున్నా ఇంత వరకు ఆ ఊసెత్తకపోవడం దురదృష్టకరమన్నారు. మరోవైపు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు ఏడవాల్సిన పరిస్థితి కనిపిస్తోందన్నారు. తాను స్వయంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తే పండిన పంటకు గిట్టుబాటు ధరలేక వ్యాపారులు ఇష్టారాజ్యంగా తక్కువ ధరకే అడుగుతున్నారని రైతులు వాపోతున్నారన్నారు. వరిని గిట్టుబాటు ధరతో కొనుగోలు చేస్తామని 37 లక్షలమెట్రిక్ టన్నులు రాష్ట్ర వ్యాప్తంగా సేకరిస్తామని సివిల్ సప్లై శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారని అందుకు భిన్నంగా ఇప్పటి వరకు కేవాలం 4.50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించారని, మాటలలో తప్పా చేతలలో రైతులకు మద్దతు ధర అందించడం లేదన్నారు. రైతుకలు మద్దతుగా ఉంటున్నారో, వ్యాపారులకు మద్దతుగా ఉంటున్నారో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. వీటితోపాటు జిల్లాలో ఎరువుల దుకాణాల యజమానులు ఊరికొక రేటుతో బ్లాక్ మార్కెట్‌లో ఫెర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ అమ్మకాలు చేస్తున్నా అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు కానీ, అధికారులు కానీ పట్టించు కోకపోవడం వల్ల రైతులపై తీవ్ర భారం పడుతోందన్నారు. ధరలను నియంత్రణలో పెట్టాల్సిన విజిలెన్స్ వ్యవసాయ అధికారులు అక్రమార్జనలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్నా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకపోగా స్వలాభాల కోసం పాకులాడుతున్నారని విమర్శించారు. మద్యం, ఇసుక, మట్టి, బూడిద కోసం ప్రజా ప్రతినిధులే గొడవలకు దిగుతుండటం సిగ్గు చేటన్నారు. మా ప్రాంతంలోకి మీరు రావద్దంటూ ప్రజా ప్రతినిధులు కొట్లాడుతుంటే నియంత్రించాల్సిన చంద్రబాబు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రజల పక్షాన తాము ప్రశ్నిస్తుంటే వాటిని పరిష్కరించాల్సిన ప్రజా ప్రతినిధులు అందుకు భిన్నంగా తమపైన తమ కుటుంబీకులపైన వ్యక్తిగత దూషణలు చేస్తున్నారని ఆరోపించారు. రాయలసీమకు ప్రయోజనం చేకూరేలా హంద్రీనీవా ర్పఆజెక్టును 6200 క్యూసెక్కులకు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలు కూడా కూటమి నేతల ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు గట్టిగా అధికార పార్టీ నేతలను నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పిలుపునిచ్చారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న అనంత వెంకటరామిరెడ్డి

02ATP27_02ATP27.qxd 28-11-2024 PM 10:20 Page 1

జ్యోతి రావు పూలే సేవలు ఆదర్శం

హిందూపురం నవంబర్ 28 ప్రభాతవార్త

జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వేణురెడ్డి, తదితరులు

మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు అందరికీ ఆదర్శమని వైసిపి నియోజకవర్గ నాయకుడు గుడ్డంపల్లి వేణు రెడ్డి అన్నారు జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం హిందూపురం పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వేణు రెడ్డి మాట్లాడుతూ జ్యోతి రావు పూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు పేద విద్యార్థులు, మహిళల విద్య కోసం జ్యోతిరావు పూలే ఆయన సతీమణి సావిత్రిబాయి ఎంతో కృషి చేశారని అన్నారు పూలే కలలు కన్న రాజ్యం కావాలంటే ప్రజలు చైతన్యవంతులు కావాలని తెలిపారు అదేవిధంగా లైఫ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు నిర్వహించారు హిందూపురం పట్టణంలోని సుగురు సమీపంలో ఉన్న పోలే విగ్రహానికి ఉదయ్ కుమార్ మనోజ్ జూలియట్ మింటు శ్యాంబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు

మృతుడు కుటుంబానికి పరిహారం

హిందూపురం టౌన్ నవంబర్ 28 ప్రభాతవార్త

చెక్కులు చూపుతున్న దృశ్యం

హిందూపురం మండలం కొల్లాపురం పారిశ్రామికవాడలో ఏవన్ ఇస్పాట్ పరిశ్రమలు విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు బీహార్ రాష్ట్రానికి చెందిన సోమనాథ్ మృతి చెందాడు మెదడు కుటుంబానికి అప్పట్లో పరిశ్రమ యాజమాన్యం 7,50,000 నష్టపరిహారంగా చెల్లించింది అయితే మృతుని కుటుంబానికి చట్ట ప్రకారం పరిహారం చెల్లించాలని తోముకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం నాయకులు రవికుమార్ కార్మిక శాఖ జిల్లా కలెక్టర్లకు పరిశ్రమపై ఫిర్యాదు చేశారు స్పందించిన యజమాన్యం 5,85,409 రూపాయల చెక్కులను బాధిత కుటుంబానికి అందజేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు రాకతో దుర్గం ప్రజలు హర్షం

చిందనూరు నాగరాజు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి

రాయదుర్గం టౌన్ నవంబర్ 28 ప్రభాతవార్త

చిందనూరు నాగరాజు

అక్రమార్కుల ఆట కట్టించి ప్రకృతి సంపద ప్రజల ఆస్తులను కాపాడండని ముఖ్యమంత్రి కి బీఎస్పీ పార్టీ తరపున విజ్ఞప్తి కరువు ప్రాంతమైన రాయదుర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడురావటం సంతోషించదగ్గ విషయమే నని ఈ పర్యటన దుర్గం వాసుల్లో సంబరాలు నింపాలని భరోసా కల్పించాలని కరువు విలయతాండవం చేస్తూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్న ఈ ప్రాంతాన్ని గత ప్రభుత్వాలు ప్రస్తుత పాలకులు నిర్లక్ష్యం చేస్తూ వస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన తోనైనా ఈ ప్రాంతం రూపు రేఖలు మారాలని ఈ ప్రాంత వాసులు గంపడాశలు పెట్టుకుంటున్నారని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు ఆశాభావం వ్యక్తపరిచారు. రాయదుర్గం ప్రాంతంలో ప్రకృతి వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ కొంతమంది రాజకీయ నేతలు పాలకులు దోపిడీ కారణంగా ఈ ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటుందని, సాగు తాగునీటి రంగాలకు అధిక ప్రాధాన్యత నిచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని అంతేకాకుండా గార్మెంట్స్ వంటి అతి పెద్ద పరిశ్రమ ఈ ప్రాంతంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు ఆర్థిక చేయూత కరు వవ్వడంతో వటంతో గార్మెంట్స్ రంగం కుదేలవుతోందన్నారు. ఇక మట్టి ఇసుక కలప వంటి వాటిని దోపిడీ చేస్తూ కోట్లకు కోట్లు పడగలెత్తుతున్నారని డిహిరేహాల్, గుమ్మగట్ట, వంటి ప్రాంతాల నుండి ఇసుక మట్టి నిత్యం కర్ణాటక కు వెళ్తోందని, వీటిని అరికట్టేందుకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు ఏర్పాటు కావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జగనన్న కాలనీల పేరిట రైతుల నుంచి భూములు లాక్కొని రైతుల నోట్లో మట్టి కొట్టి కోట్ల రూపాయలు కాజేసిన ఉదాంతం తెలిసిందే ఈ విషయంపై కూడా పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాం స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సైతం ఈ విషయంపై లోతుగా విచారిస్తామని అసెంబ్లీలోనే ప్రకటన చేశారన్నారు. ఇప్పుడు జరుగుతున్న అక్రమ మైనింగ్ గురించి కూడా సిఐడి విచారణ జరపాలని, ముఖ్యమంత్రి కి కోరుచున్నాము. ఈ ప్రాంతంలో బీటీ ప్రాజెక్టు ఉన్న రైతులకు సున్నా అన్న చందంగా తయారైందని రాయదుర్గం, కళ్యాణదుర్గం, నియోజకవర్గాల్లో 12 వేల ఎకరాలకు పైబడి సాగునీరు అందించే ఈప్రాజెక్టు అలంకారప్రాయంగా మారుతుందన్నారు. గతంలో రెండు పంటలకు సాగునీరు అందించిన ఈప్రాజెక్ట్ ప్రస్తుతం ఒక్క పంట కూడా నీరు ఇవ్వలేని దుస్థితిలో ఉందన్నారు. ప్రాజెక్టుకు మరమ్మత లేకపోవడం ప్రాజెక్టులోకి నీరు రాకపోవడం వంటివి రైతులను అందించి రైతు శాశ్వత ప్రయో జఉపాధి నిచ్చే గార్మెంట్స్ పరిశ్రమ కకావికాలంగా మారింది ఎన్నో వేల కుటుంబాలకు ఉపాధినిచ్చే గార్మెంట్స్ పరిశ్రమలు రాయదుర్గం ప్రాంతంలో మూతపడుతుండడం అత్యంత బాధాకరం గార్మెంట్స్ పరిశ్రమ కు ప్రభుత్వాలు సరైన ప్రోత్సాహకాలు ఆర్థిక చేయూత ముడి సరుకులు వంటివి కల్పించకపోవడంతో పరిశ్రమ యజమానులు తీవ్ర నష్టాలను చూడాల్సి వస్తోంది ఈ ప్రాంత గార్మెంట్స్ పరిశ్రమకు దేశంలోనే అత్యంత పేరు ఉంది మట్టి మాఫియా ప్రకృతి వనరుల దోపిడి ఈ ప్రాంతంలో యదేచ్ఛగా కొనసాగుతూనే ఉందని మట్టి ఇసుక కలప వంటి వాటిని కొల్లగొడుతూ ఈప్రాంతంలో కోట్లకు కోట్లకు పడగలెత్తారన్నారు. డిహిరేహాల్, గుమ్మగట్ట మండలాల్లో మట్టి ఇసుక యదేచ్ఛగా నిరంతరాయం కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్నారని ఇందుకోసం ప్రత్యేక పర్యవేక్షక బృందాలను ఏర్పాటు చేసి ప్రకృతి వనరులను కాపాడాలని చిందనూరు నాగరాజు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రభుత్వమిచ్చిన దళిత భూములను కొంతమంది రియల్ ఎస్టేట్ బడాబాబులు, వ్యాపారులు, కోట్లల్లో విలువైన భములు పదో పరుకో ఇచ్చి అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడ్డారన్నారు. దీనిపై కూడా సమగ్ర విచారణ జరిపి దళిత భూములు దళితులకే చెందేలా చేయాలని ఆయన తెలియచేసారు.

ముగ్గురు పేకాట రాయుళ్లు అరెస్టు. 20 550 రూపాయలు స్వాధీనం

బ్రహ్మ సముద్రం నవంబర్ 28. ప్రభాతవార్త

మండల పరిధిలోని పాలవెంకటాపురం గ్రామం గ్రామపరిధిలో ఫారెస్ట్ నందు పేకాట ఆడుతున్నారన్న సమాచారం అందుకున్న బ్రహ్మ సముద్రము యస్ ఐ.నరేంద్ర కుమార్ తన సిబ్బందితో రైడ్ చేసి ముగ్గురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారినుండి 20 550. రూపాయలు స్వాదీనం చేసుకునీ కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

పేకాట రాయుళ్లు అరెస్టు చేసిన బ్రాహ్మ సముద్రము యస్ఐ

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

హిందూపురం టౌన్ నవంబర్ 28 ప్రభాతవార్త

మృతి చెందిన యువకులు

హిందూపురం మండలం తూముకుంట చెక్పోస్ట్ సమీపంలో ఆంజనేయ స్వామి ఆలయం వద్ద గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో హిందూపురం పట్టణం త్యాగరాజు నగర్ కు చెందిన పవన్ కుమార్ 23, హిందూపురం పట్టణం గాజుల వీధి కి చెందిన దాదాపీర్ 35 ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు ఘటనకు సంబంధించి అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐ ఆంజనేయులు తెలిపిన వివరాల మేరకు కర్ణాటక నుండి ద్విచక్ర వాహనంపై పవన్ దాదాపీర్ లు కలిసి హిందూపురం వైపు వస్తున్నారు అయితే తూముకుంట సమీపంలోకి ఆంజనేయస్వామి ఆలయం వద్దకు రాగానే ఎదురుగా ట్రాక్టర్ రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి ట్రాక్టర్ ను ఢీ కొట్టింది దీంతో పవన్, దాదాపీర్ లు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందినట్లు సిఐ తెలిపారు మృతుడు పవన్ పట్టణంలోని ఓ ప్రైవేటు ల్యాబ్లో టెక్నీషియన్ గా పనిచేస్తుండేవాడు రెండు నెలల క్రితమే వివాహం జరిగింది, దాదా పీర్ కార్పెంటర్గా పనిచేస్తుండేవాడు ఇతనికి ఒక కుమారుడు కుమార్తె భార్య ఉన్నారు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్ సుమతి

బ్రహ్మ సముద్రం నవంబర్ 28. ప్రభాతవార్త

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ సుమతి

మండల నందు డిసెంబర్ నెలలో కరుగబోవు నీటి సంఘం ఎన్నికలు దృష్ట్యా ఎన్నికలు నిర్వహించ బడే పోలింగ్ కేంద్రాలను బ్రహ్మ సముద్రము మండల తహసీల్దార్ అర్ సుమతి పరిశీలించారు ఈ కార్య క్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగిరెడ్డి సంబంధిత గ్రామాల విఆర్ఓలు పాల్గొన్నారు. ఈసందర్భంగా బుడిమెపల్లి గ్రామమునందు పోలింగ్ కేంద్రాన్నీ పరిశీలించి గ్రామస్తులతో సమస్యలగుర్చి చర్చించారు ఈ కార్య క్రమంలో తహసీల్దార్ సుమతి అర్ఐనాగిరెడ్డి విఆర్ఓ హనుమంతరావు పాల్గొన్నారు.

కైరేవు గ్రామ దేవత ప్రతిష్ట మహోత్సవానికి హాజరైన ఉమా మహేశ్వరనాయుడు

శెట్టూరు, నవంబర్ 28 ప్రభాతవార్త

అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ఉమా మహేశ్వరనాయుడు

మండలంలోని కైరేవు గ్రామంలో గ్రామదేవత శ్రీమారెమ్మ విగ్రహ, ధ్వజ, శిఖర కలశ ప్రతిష్టకు క ళ్యాణదుర్గం నియోజకవర్గం వైసీపీ నాయకుడు మాదినేని ఉమా మహేశ్వరనాయుడు హాజరయ్యారు. గ్రామస్తులు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. గురువారం గ్రామదేవత మారెమ్మ దర్శనం పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. గ్రామస్తులు కళ్యాణదుర్గం నియోజకవర్గం వైసీపీ నాయకుడు ఉమా మహేశ్వరనాయుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి దుశ్శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తలారి సత్యప్ప, ఎంపిపిలు భీమేష్, ఆంజినేయులు, గ్రామ పంచాయితీ సర్పంచు గంగాధర్, నారాయణపురం సర్పంచు వెంకటేషులు, టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు, కౌన్సిలర్ లక్ష్మన్న, శెట్టూరు ఆదిశేషు, రంగనాథ్ శెట్టి, చిన్నంపల్లి శ్రీనివాసులు, వేముల గిరిబాబు, ఎంఎస్.రాయుడు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు బద్దేనాయక్‌ను సన్మానించిన గ్రామస్తులు

శెట్టూరు, నవంబర్ 28 ప్రభాతవార్త



బద్దేనాయక్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని కైరేవు గ్రామంలో నూతన అమ్మవారిని ప్రతిష్టించిన సందర్భంగా ఇన్సినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఉపాధ్యాయుడు బద్దేనాయక్ గురువారం దర్శించుకున్నారను. ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు ఆయనకు సాదర స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు ఆయన చేస్తున్నటువంటి పలు సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

నేడు పెద్దపల్లిలో కనకదాసు విగ్రహప్రతిష్ఠకు భూమిపూజ

- జ్యోతుల మహోత్సవం

చిలమత్తూరు, నవంబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని బి.శెట్టిపల్లి పంచాయతీ పరిధిలోని పెద్దనపల్లి గ్రామంలో కురుబల ఆరాధ్యదైవం, మహాభక్తాగ్రేశ్వరుడు కనకదాసు విగ్రహప్రతిష్ఠకు భూమిపూజ జ్యోతుల మహోత్సవాన్ని శుక్రవారం హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ పిఏ బాలాజీ, పెద్దనపల్లి గ్రామ కురుబ సోదరుల సోదరీమణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్టు గ్రామ కురుబ సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కురుబ సంఘం సభ్యులు మాట్లాడుతూ భగవంతున్ని సైతం మెప్పించిన భక్తులు, వాగ్గేయకారుడు, కురుబల ఆరాధ్యదైవం శ్రీమహాభక్తకనదాసు 537వ జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో కనకదాసు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారని ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, రాష్ట్రమంత్రి సవితమ్మ, ఎంపి బికె పార్థసారథిలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కనకదాసు విగ్రహప్రతిష్ఠ భూమిపూజ కార్యక్రమానికిచుట్టుపక్కల గ్రామాల ప్రజలు, కురుబసోదర సోదరీమణులు పెద్దఎత్తున తరలించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పెద్దనపల్లి గ్రామ కురుబసంఘం సభ్యులు కోరారు.

పీహెచ్సీలో పైపులైన్లు ధ్వంసం

డి.హీరేహాళ్, నవంబర్ 28 ప్రభాతవార్త:

పైపులైన్లు ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత కొంతకాలంగా గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్ మోటారు పైపులైన్లు ధ్వంసం చేస్తున్నట్లు వైద్యాధికారి జస్వంత్ తెలిపారు. గురువారం డి.హీరేహాళ్ మండలంలోని నాగలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పీహెచ్సీలో నీటి సరఫరా చేసే పైపులైన్లను ధ్వంసం చేశారని ఆయన చెప్పారు. గతంలో కూడా అనేక మార్లు బోరుబావి నుండి విద్యుత్ మోటార్ ద్వారా నీటి సరఫరా పైపులైన్లు ధ్వంసం చేయడం జరిగిందని, ఈ విషయం గ్రామ పెద్దల దృష్టికి తీసుకెళ్లగా వారు పోలీసులకు తెలపడంతో పోలీసులు గ్రామాన్ని సందర్శించి మరోసారి ఇలా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. పైపులు ధ్వంసం చేసిన విషయాన్ని తమ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి డి.హీరేహాళ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వైద్యాధికారి తెలిపారు. వివిధ రకాల వ్యాధులతో ఆసుపత్రికి వచ్చే రోగులకు తాగునీరు అందించే పైపులను ఇలా ధ్వంసం చేయడం సమంజసం కాదని ధ్వంసం చేసే వ్యక్తులు అర్థం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

కొత్తవారికి అవకాశం కోసమే రాజీనామా

డి.హీరేహాళ్, నవంబర్ 28 ప్రభాతవార్త:

వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు రాజీనామా చేసిన రాళ్ల తిమ్మారెడ్డి

పార్టీలో కొత్తవారికి అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతోనే వైకాపా జిల్లా ఉపాధ్యక్ష పధవికి రాజీనామా చేసినట్లు రాళ్ల తిమ్మారెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలిపారు. గురువారం డి.హీరేహాళ్ మండలం తన స్వగ్రామం గొడిశెలపల్లి లోని తన నివాసం నుండి రాజీనామా లేఖను జిల్లా అధిష్టానానికి పంపినట్లు ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో ఆయన తెలుపుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తనను అనంతపురం జిలాన్ల ఉపాధ్యక్షుడుగా నియమించినప్పటి నుండి ఇప్పటిదాకా పార్టీ కోసం నిబద్ధత, నిజాయితీతో పనిచేయడం జరిగిందన్నారు. పార్టీలో కొత్తవారికి అవకాశం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురంజిల్లా ఉపాధ్యక్ష పదవికి నేను రాజీనామా చేశానన్నారు. రాజీనామాలో ఎవరి ప్రమేయం లేదని, తన రాజీనామాను పార్టీ అధిష్టానం కానీ, స్థానిక నాయకత్వం కానీ కోరలేదని ఆయన తెలిపారు. తానే స్వచ్ఛందంగా తన పదవికి రాజీనామా చేశానని, ఆశావాహులకు ఈ పధవిని కల్పించాలని ఇక నుండి పార్టీలో సామాన్య కార్యకర్తగా కొనసాగుతానని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. కేవలం ఇంకొక్కరికి అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతోనే రాజీనామా చేస్తున్నానని, రాబోయే రోజుల్లో కూడా పార్టీలో ఒక సామాన్య కార్యకర్తగా ఉంటానని, పార్టీ కోసం కష్టపడి పనిచేస్తానన్నారు. తనపై నమ్మకంతో పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమకానికి సహకరించిన అప్పటి పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ నాకు ఇంతకాలం అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. రాబోవు రోజుల్లో రాయదుర్గం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి నావంతు కృషి చేస్తూ, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాయదుర్గంలో వైసిపి విజయానికి కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

వైభవంగా కార్తీక దీనోత్సవం

రాయదుర్గం, నవంబర్ 28 ప్రభాతవార్త:

కార్తీకోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం.

మండలంలోని మల్లాపురం గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా కార్తీక దీపోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటి గౌరవ అధ్యక్షులు రామ్మూర్తిస్వామీజీ ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, నైవేద్యం పూజలు గావించారు. సాయంకాలం 6గంటలకు సామూహిక దీపోత్సవాలను అలంకరించారు. అనంతరం మహా మంగళహారతి గావించారు. ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షుడు బిఎం. తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు ధర్మన్న, కోశాధికారి జిఎం నరసింహులు, ఉప కోశాధికారి సత్యనారాయణ, కార్యదర్శి గురు రాఘవేంద్రప్రసాద్, అకౌంటెంట్ వెంకటేశులు, సభ్యులు గురునాథ్‌రెడ్డి, రామిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మ జ్యోతిరావ్ పూలే వర్ధంతి

రాయదుర్గం టౌన్ నవంబర్ 28 ప్రభాతవార్త

పట్టణంలోని బహుజన సమాజపార్టీ కార్యాలయంనందు రాయదుర్గం నియోజక వర్గ ఇంచార్జ్ ఉలిగప్ప ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి ఘనంగా జరుపుకున్నారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బహుజన సమాజ్ పార్టీ ఇన్చార్జి ఉల్లిగప్ప మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఆధునిక యుగంలో కుల నిర్మూలన ఉద్యమాలకు బీజం నాటిన సామాజిక విప్లవ యోధుడని, ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అనే సామాజిక భావనను పెంపొందించిన దార్శనికుడు జ్యోతిరావు పూలే అని మహిళలకు మార్గదర్శకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళా ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు మండి జానకి రాముడు, ఉపాధ్యక్షులు నాగరాజు, తాలూకా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు లోహిత్ ఎంపిక

విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

లేపాక్షి, నవంబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వతరగతి చదువుతున్న విద్యార్థిలోహిత్ జాతీయస్థాయి బేస్‌బాల్‌పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు శేషగిరిబాబు, పిడి శివకుమార్‌లు తెలిపారు. ఈ నెల 24 నుండి 26వతేదీ వరకు తిరుపతిలోని మంగళం ట్రెండ్స్ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో బేస్‌బాల్ పోటీలను నిర్వహించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా తరుపున ఆడిన టీం క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది. ఇందులో కొండూరు విద్యార్థి లోహిత్ ఉన్నట్లు తెలిపారు. లోహిత్ క్వార్టర్ ఫైనల్‌లో జరిగిన బేస్‌బాల్‌పోటీల్లో అత్యధిక ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికయ్యాడని తెలిపారు. డిసెంబర్ 19 నుండి 27వతేదీ వరకు ఛత్తీస్‌ఘడ్‌లోని బిలాస్పూర్‌లో జరిగే జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా జాతీయస్థాయికి ఎంపికైన లోహిత్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పిడి, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

అక్రమ మద్యం రవాణా కేసులో టిడిపి కార్యకర్తలు

- ఎక్సైజ్ పోలీసులను దుర్భాషలాడిన వైనం.!

హిందూపురం నవంబర్ 28 ప్రభాతవార్త

ఇప్పటికే హిందూపురం ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మద్యం వ్యాపారాల్లో మునిగి తేలుతున్న క్రమంలో టీడీపీ కి చెందిన కార్యకర్తల ఇండ్లలో కర్ణాట కఅక్రమ మద్యం భారీగా పట్టుబడింది. హిందూపురం పరిసర ప్రాంతాల్లో అక్రమ మద్యం జోరుగా రవాణా, విక్రయాలు సాగుతున్న నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులు చేపట్టిన చర్యలు అదుపు చేయలేకపోతున్నాయి. తాజాగా మున్సిపాలిటీ పరిధిలోని కొల్లకుంట గ్రామంలో కర్ణాటక మద్యం సరఫరా జరుగుతోందన్న సమాచారం తెలుసుకున్న ఎక్సైజ్ శాఖ పోలీసులు అక్కడికి వెళ్లారు. స్థానిక టిడిపి కార్యకర్తకు చెంది న ఇంటిని తనిఖీ చేసేందుకు ప్రయత్నించగా నిందితులు అడ్డుకుని, ఎక్సైజ్ పోలీసులను దుర్భాషలాడినట్లు తెలిసింది. అంతేకాకుండా ఆ ఇండ్లకు తాళం వేసినట్టు సమాచారం. దీంతో రెవెన్యూ అధికారులకు సమాచారం అందించి వారి సహాయంతో ఇంటి తాళాలను పగలగొట్టి నిలువ ఉంచిన రూ. 80,000 విలువై నమద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అయితే నిందితులు పరారీ అయ్యారని పోలీసులు చెప్పడం గమనార్హం. కాగా నిందితులు తెలుగుదేశం పార్టీ జిల్లా స్థాయి నాయకునికి అత్యంత సమీప బంధువులు కావడం విశేషం. అంతేకాకుండా నిందితుడు వడ్డే మంజునాథ్ పై హిందూపురం వన్ టౌన్, లేపాక్షి పోలీస్ స్టేషన్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో మొత్తం ఆరు కేసులు నమోదైనట్లు సీఐ లక్ష్మీ దుర్గయ్య వెల్లడించారు. ఇదిలా ఉండగా కొన్ని నెలల కిందట ఇదే గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శివశంకర్ రెడ్డి కుటుంబీకులపై టిడిపి వర్గీయులు దాడి చేసిన సంఘటనలో వీరు ప్రధాన ముద్దాయిలుగా ఉన్నారు. మద్యం బెల్టు షాపులు, కర్ణాటక అక్రమ మద్యం రవాణాను స్వయంగా అధికార పార్టీకి చెందిన వారే నిర్వహించడం శోచనీయమని విమర్శలు వస్తున్నాయి.

150 రోజుల పాలనలో కుట్రలు కుతంత్రాలే

- బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న టిడిపి నాయకులు
- వైసీపీ నేత వేణు రెడ్డి విమర్శలు

హిందూపురం నవంబర్ 28 ప్రభాతవార్త

మాట్లాడుతున్న వైసీపీ నేత వేణు రెడ్డి

ఏపీలో 150 రోజుల కూటమి ప్రభుత్వ పాలన అంతా కుట్రలు కుతంత్రాలతోనే సాగుతోందని హిందూపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక భర్త గుడ్డంపల్లి వేణు రెడ్డి తీవ్రంగా విమర్శించారు. గురువారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బ్రాందీ షాపుల టెండర్లను కంప్లీట్ గా టిడిపి నాయకులే చేజిక్కించుకొని పల్లె పట్టణం అన్నతేడా లేకుండా వాడవాడలా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ మద్యం ఏరులై పారిస్తున్నారని విమర్శించారు. మరోవైపు 20లక్షలఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన టిడిపి ప్రభుత్వం ఏపీ బేవరేజెస్లలో పని చేస్తున్న 15వేల మంది ఉద్యోగాలను తొలగించిందన్నారు. అమ్మ ఒడి పథకం ఇస్తుంటే ఆ డబ్బుతో తల్లులు గంజాయికి అలవాటు పడ్డారని బాధ్యత కలిగిన ఒక మంత్రి వ్యాఖ్యానించడం సిగ్గుచేటు అన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వడం లేదని, ఆరోగ్యశ్రీ బకాయలు వేలకోట్లకు చేరుకున్నాయని అన్నారు. ఎన్నికల ముందు వాలంటీర్లకు తాము అధికారంలోకి వచ్చాక రూ. పదివేలు వేతనాలు ఇస్తామని చెప్పి వారిని పూర్తిగా పక్కన పెట్టడం దారుణం అని విమర్శించారు.

సూర్య ఘర్ యోజనలో గుండుమల

హిందూపురం నవంబర్ 28 ప్రభాతవార్త

సూర్య ఘర్ యోజన పథకం ను 100 అమలు చేసేందుకు మోడల్ గా మడకశిర నియోజకవర్గంలో మారుమూల గ్రామమైన గుండుమలను విద్యుత్ శాఖ అధికారులు ఎంపిక చేశారు. అన్ని ఇండ్లకు సోలార్ రూఫ

జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించాలి

- ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో కూడా ఉచిత విద్య అందించాలి

- రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్‌తో ఎపిడబ్ల్యూజేయు రాష్ట్ర అధ్యక్షులు మచ్చారామలింగారెడ్డి

అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టు పిల్లలందరికీ ఉచిత విద్య ఇవ్వాలని అన్ని ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో జర్నలిస్టు పిల్లలకు ప్రత్యేక కోట ఇవ్వాలని ఉచిత విద్యకు సంబంధించిప్రత్యేక జీవో ప్రభుత్వం విడుదల చేయాలని జర్నలిస్టులకు ఉచిత విద్యను ఇచ్చి ప్రోత్సహించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఎపిడబ్ల్యూజెయు రాష్ట్ర అధ్యక్షులు మచ్చారామలింగారెడ్డి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా కోనశశిధర్ జర్నలిస్టులతో మాట్లాడు తూ.. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారాలోకేష్‌తో ప్రభుత్వ పెద్దలతోనూ చర్చి ంచి వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించే విషయం తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. తాను కలెక్టర్‌గా ఉండగా కొడిమి జర్న లిస్టు కాలనీలో కూడా అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు సౌకర్యా లు ఇవ్వడం జరిగిందని రాష్ట్రంలో మొట్టమొదటి కాలనీ అనంతపు రంలో ఉండడం అభినందనీ యమని అన్నారు. అనంతరం కోన శశిధర్‌తో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రతినిధి బృందం అనేక అంశాలపై చర్చిం చారు. అనంతరం జర్నలిస్టులు రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్‌ను సన్మాని ంచారు. ఈ కార్యక్రమం లో జర్ నలిస్టు యూనియన్ విజయ రాజు, వెంకటేశ్వర్లు, షాకీర్, రగు, సాయి ఇతర జర్నలిస్టులు పాల్గొన్నారు.



కోన శశిధర్‌తో ఎపిడబ్ల్యూజేయు రాష్ట్ర అధ్యక్షులు మచ్చారామలింగారెడ్డి

వాల్మీకి బోయల గిరిజన రిజర్వేషన్ల అంశంలో ప్రాంతీయ వ్యత్యాసాలను తొలగించండి - రాష్ట్ర ఎపివిబిఎస్ నాయకులు డిమాండ్

అనంతపురం అర్బన్, నవంబర్ 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి బోయల గిరిజన రిజర్వేషన్ల అంశంలో ప్రాంతీ య వ్యత్యాసాలను తొలగించి దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపా లని రాష్ట్ర ఏపి విబిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఈ అంశం గురించి ఢిల్లీలోని మహారాష్ట్ర భవన్‌లో కేంద్ర, సామాజిక న్యాయ శాఖ మంత్రి రామదాస్ అత్వాలెను కలిసి రాష్ట్ర వాల్మీకి బోయల గిరిజన రిజర్వేషన్ పునరుద్ధరణ అంశం మంత్రి దృష్టికి తీసుకెళ్లి వాల్మీకి బోయలకు తగు న్యాయం చేయాలని వినతి పత్రం అందించారు. అనంతరం రాష్ట్ర ఏబివిఎస్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ.. వాల్మీకి బోయలు గిరిజన రిజర్వేషన్ల అంశానికి సంబంధించి ఢిల్లీలో నేషనల్ ఎస్టీ కమిషన్‌ను నవంబర్ 26వ తేదిన కలిసి దశాబ్దాల సమ స్యలు పరిష్కారం చూపాలని కోరామన్నారు. భారత రాజ్యాంగం అనుసరించి 14, 15, 16 , 19(1), 342, 371 అధికరణలు అమలయ్యేలా చూపాలని కేంద్ర మంత్రిని కోరామన్నారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ జక్కుల శ్రీనివాసరావు, సత్యసాయి జిల్లా అధ్యక్షులు కర్నె ప్రభాకర్, సంఘం ప్రొఫెషనల్ వింగ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఉపేంద్ర, ఆస్పరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రితో రాష్ట్ర ఎపివిబిఎస్ నేతలు

హరీష్‌కుమార్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్‌సిసి క్యాడెట్స్‌కు ఎస్ఎల్ఆర్ డ్రిల్ రైఫిల్స్ వితరణ

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త

హరీస్‌కుమార్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్డిటి జూడో స్టేడియంలో ఎన్‌సిసి క్యాడెట్స్‌కి ఎస్ఎల్ఆర్ డ్రిల్ రైఫిల్స్‌ను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఎస్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి, హరీష్‌కుమార్ యాదవ్ ఫౌండేషన్‌చైర్మన్ హరీష్‌కుమార్ యాదవ్, యువజన అవార్డు గ్రహీత బిసాటి భరత్, నెహ్రూ యువకేంద్రం ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ జి. శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్‌కుమార్, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫౌండర్ సుంకర రమేష్, ఫుట్‌బాల్ అసోషియేషన్ ఉపాధ్యక్షులు, వేణుగోపాల్ ఎన్‌సిసి ఆఫీసర్ మురళీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అతిథులు మాట్లాడు తూ.. దేశ నిర్మాణంలో ఎన్‌సిసి క్యా డెట్ల పాత్ర చాలా ప్రాముఖ్యత సంతరించుకుందన్నారు. ఎన్‌సి సి ద్వారా విద్యార్థులు క్రమశిక్ష ణ, అల వర్చు కుని అనునిత్యం దేశం కోసం పాటు పడాలని పే ర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హరీష్ కుమార్ యాదవ్ ఫౌం డేషన్ ట్రెజరర్ దత్తు సెక్రెటరీ రాజు, సభ్యులు ఇర్ఫాన్, షబ్బీ ర్, బబ్లూ., హరి, ఎన్‌సి సి క్యాడెట్లు పాల్గొన్నారు.

అందజేసిన ఎస్ఎల్ఆర్ డ్రిల్ రైఫిల్స్‌తో ఎన్‌సిసి క్యాడెట్లు

.ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో మాస్టర్ డిగ్రీకి అడ్మిషన్లు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆర్ట్ స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి), అనంతపురంలో పిజి కోర్సులో చేరడానికి స్పాట్ అడ్మిషన్స్ ద్వారా విద్యార్థులకు ఎపి స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ విజయవాడ వారు అవకాశం కల్పించారు. ఎపిపిజిసెట్-2024లో ఉత్తీర్ణత కాకపోయినా లేదా పరీక్ష రాయకపోయినా వారు కేవలం డిగ్రీ ఉత్తీర్ణత ద్వారా ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో అడ్మిషన్ కొరకు ఈనెల 29 నుంచి 30వ తేదిలోపు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. ఎంఎలో ఇంగ్లీష్, ఎకానమిక్స్, ఎమ్మెల్సీలో బాటనీ, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, జువాలజీలకు మొత్తం ఫీజు చెల్లించి అడ్మిషన్ పొందాలని సూచించారు. వీరికి ఎలాంటి స్కాలర్‌షిప్‌లు రావని సూచించారు.

శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలో డాక్టరేట్ (పిహెచ్‌డి) అవార్డు పొందిన ఆలూరు అనురాధ

అనంతపురం న్యూటౌన్,
నవంబర్ 28 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఆలూరు అనురాధ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతిలో హిందీ విభాగంలో డాక్టరేట్ (పిహెచ్‌డి) అవార్డు పొందడం జరిగింది, ఉత్తర భారతదేశంలో హిందీ ప్రముఖ దళిత సాహిత్య రచనా కారులు, కవి జయప్రకాష్ కర్ధం, తెలుగు ప్రముఖ దళిత సాహిత్య రచనాకారులు,కవి, పద్మశ్రీ అవార్డు గ్రహీ త, ఆచార్య కొలుకులూరి ఇనాక్ కథలలో దళిత సమాజం యొక్క స్థితి గతులు అన్న అంశంపై పరిశోధన గావించినం దుకుగాను శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యా లయం వారు డాక్టరేట్ ప్రధానం చేశారు. డాక్టరేట్ చేయడానికి గైడ్‌గా వ్యవహరించిన సీనియర్ ప్రొఫెసర్ ఆచార్య రాంప్రకాష్‌కి సహాయ సహకారాలు అందించిన హిందీ విభాగం అధిపతి ప్రొఫెసర్ నారాయణకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆలూరు అనురాధ

డిసెంబర్ 8న జాతీయ ఉపకార వేతనం పరీక్ష

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త

విద్యా సంవత్సరం 2024-25కుగాను జరగనున్న జాతీయ ఉపకార వేతనంపరీక్ష (ఎన్ఎంఎంఎస్) డిసెంబర్ 8న (ఆదివారం) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు జరుగునని జిల్లా విద్యాశాఖ అధికారి ఒకప్రకటన ద్వారా తెలిపారు. ఈ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులు హాల్‌టికెట్స్‌ను ప్రభుత్వ పరీక్షల సంచాలకుల వారి కార్యాలయం వెబ్‌సైట్‌లో స్కూల్ లాగిన్‌లో అందుబాటులో ఉంచారు. కావున సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల యు-డైస్ కోడ్‌ను ఉపయోగించి లాగిన్ ద్వారా తమ పాఠశాలకు సంబంధించిన విద్యార్థుల హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసి విద్యార్థులకు అందజేయవలసిందిగా ప్రభుత్వ పరీక్షలు సంచాలకులు విజయవాడ వారు తెలియజేశారు. మరింత సమాచారం కొరకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, కమలానగర్‌లో సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి యం.ప్రసాద్ తెలియజేశారు.

స్వర్ణ పంచాయితీ సర్వే, ఇంటీ పన్నులు త్వరగా పూర్తి చేయాలి

రుద్రంపేట సచివాలయంను తనిఖీ చేసిన ఈఓఆర్‌డీ.



సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహిస్తున్న ఈఓఆర్‌డీ వెంకట నాయుడు.

అనంతపురం రూరల్,నవంబర్28ప్రభాతవార్త:
అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీలో ఇంటీ పన్నులు,అదే విధంగా స్వర్ణ పంచాయితీ సర్వే త్వరగా పూర్తి చేయాలని ఈఓఆర్‌డీ వెంకటనాయుడు సచివాలయ ఉద్యోగులకు తెలియజేశారు.రుద్రంపేట పంచాయితీలోనిసచివాలయం1 నికార్యదర్శియు.హిదయతుల్లాలతో కలసి ఆయన తనిఖీ చేసి రికార్డులనుపరిశీలించి సచివాలయఉద్యోగులతో స్వర్ణపంచాయితీవెబ్సైట్‌లోపంచాయితీకిసంబందించిన ఇంటీపన్నుల వివరాలు,పన్నేతరాలు,మరియు గ్రామ పంచాయితీ ప్రొఫైల్‌కి సంబందించిన అన్ని వివరాలు నమోదుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రంపేట పంచాయితీ వ్యాప్తంగా ఇంటీ పన్నులు,స్వర్ణ పంచాయితీ సర్వేలు త్వరగా పూర్తి చేయాలని వివరాలు నమోదులో ఎటువంటీ తప్పులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డ మహానుభావుడు పూలే - సిఐ యుగంధర్

మహాత్మజ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పామిడి, నవంబర్ 28 ప్రభాతవార్త

ఆధునిక భారత సామాజిక విప్లవ పితామహుడు, సంఘసంస్కర్త, మహిళలు హక్కులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డ మహానుభావుడు మ హాత్మాజ్యోతి రావు పూలే అని సిఐ యుగంధర్ కొనియాడారు. మహాత్మా జ్యోతిరావుపూలే 134 వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం స్థానికప్రభుత్వ జూనియర్ కళాశాల వద్దనున్న ఆయన చిత్రపటానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్ష లు వెంకటయ్య మాట్లాడుతూ.. రిజర్వేషన్లు లేకుంటే బహు జనుల అభివృద్ధి శూన్యమని భావించిన మహాత్మాజ్యోతిరావుపూలే 1902లో ఛత్రపతి సాహూమహారాజ్ ఆస్థానంలో 50 శాతం రిజర్వేషన్లను తీసుకురావటానికి కృషి చేశారని తెలిపారు. అణగారిన వర్గాలకు విద్యను అందించాలన్న ఉద్దేశ్యంతో ముందుగా తన భార్య సావిత్రిబాయికి విద్యనందించి ఆమె ద్వారా అందరికీ అక్షరాలను దిద్దించిన మహోన్నతుడని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ పూలే ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు ఓబులేసు, దళిత ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల విముక్తి ప్రధాన మహాత్మాజ్యోతిరావు పూలే - సాకే నరేష్

అనంతపురం కల్చరల్, నవంబర్ 28 ప్రభాతవార్త

అనంతపురంనగరంలోని బిసి రిజర్వేషన్ పరిరక్షణసమితి కార్యాలయంలో జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భం గా ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు సాకే నరేష్ మాట్లాడుతూ.. బిసిలకు విద్యా, వైద్యం, ఆరోగ్యం, ఉపాధి, రాజకీయంగా రిజర్వేషన్ కల్పించినప్పుడే బిసిలకు న్యాయం జరుగు తుందని తెలిపారు. అలాగే బిసిలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని ఆరోపించారు. అలాగే జ్యోతిరావు పూలే యొక్క ఆశయాలను, వారి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు సాకే నరేష్, న్యాయవాదులు, రంగనాయకులు, గుజ్జల పోతులయ్య, రామన్న, లక్ష్మీనారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు సాకే నరేష్

రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమానికి ఇంకా ఎంత మంది ఉపాధ్యాయులు బలికావాలి

- ఏపిటిఎఫ్ మండిపాటు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త

ఏపిటిఎఫ్ అనంతపురంజిల్లా శాఖ కార్యాలయం ఏపిటిఎఫ్ భవన్ నుంచి పత్రిక సమావేశాన్ని జిల్లా శాఖ అధ్యక్షులు రాయల్ వెంకటేష్ ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తూ.. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి ప్రధానోపాధ్యాయుల, ఎస్జీటీ ఉపాధ్యాయుల రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాల వల్ల అనేక మంది ఉపాధ్యాయులు వయసు రీత్య దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులు ముఖ్యంగా మహిళ ఉపాధ్యాయులు వందలాది కిలోమీటర్లు ప్రయాణించి శిక్షణ కార్యక్రమానికి రావడం సుదీర్ఘంగా 10-12 గంటలపైన శిక్షణ కార్యక్రమంలో కూర్చోవడం ఆనాడు ప్రధానోపాధ్యాయుడు మరణించిన నాడే ఏపిటిఎఫ్ తీవ్రంగాఖండించిన శిక్షణ కార్యక్రమాన్ని రద్దు చేయమని తీవ్రంగా ప్రతిఘటించగా రాష్ట్ర అధికారులరద్దు చేస్తామని మాట ఇచ్చినప్పటికీ అది అమలు కొనసాగించడం వల్ల విజయనగరం జిల్లా గజపతి నగరంలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమంలో సిరిపురం శ్రీని వాసులు, ప్రధానోపాధ్యా యులు తీవ్ర ఒత్తిడికి గురై గుండెపోటు వల్ల ఆకస్మిక మరణంచెం దాడన్నారు. ఈ సందర్భంగా వారు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్య క్షులు రాయల్ వెంకటే ష్ ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజు ద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు సతీష్‌కుమార్, రాష్ట్రకౌన్సిలర్లు సర్దార్ వలి, వెంకటరమణ, జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, హిమగిరి ప్రసాద్ తిప్పేస్వామి, రామ్మూర్తి సుహేల్, బాబ్జాన్ ఖలీముల్లా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ నాయకులు

ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శిక్షణా తరగతులు అన్ని నాన్ రెసిడెన్షియల్ ద్వారా నిర్వహించాలి - రాష్ట్ర అధ్యక్షుడు కె.ఓబుళపతి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త

ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేయడానికి విద్యార్థులు బంగారు భవిష్యత్‌ను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులుకు ఎప్పటికప్పుడు నూతన పద్ధతులను, సూచనలు, సలహాలు ఇచ్చి విద్యార్థులు మెరుగైన, గుణాత్మకమైన విద్యను అందించుటకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు.

ఈ శిక్షణ తరగతులు నాన్‌రెసిడెన్షియల్ ద్వారా నిర్వహజంచాలి అని ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్‌రాష్ట్ర అధ్య క్షులు కె.ఓబుళపతి, రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.రామ్మోహన్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడా సింహాద్రి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్. గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి యం.రియాజ్ హుస్సేన్‌లు ప్రభుత్వానికి విజ్ఞ ప్తిచేశారు. ఎందుకంటే ఈ మధ్యలో ఆగిరిపల్లి, గుణపతి నగరం శిక్షణా కేం ద్రాలలో ఇద్దరు ప్రధానోపాధాయయులు ప్రాణాలు కోల్పోయారు. వీరి మరణానికి చింతిస్తున్నాం. సంఘం పక్షాన వారికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నాం. ప్రభుత్వం కూడా అకాల మరణం పొందిన ప్రధానోపాధ్యా యులు కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

ఎంఎం హళ్లిలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పర్యటనను విజయవంతం చేయండి

కూడేరు, నవంబర్ 28 ప్రభాతవార్త

కూడేరు మండలపరిధిలోని ఎంఎం హళ్లి గ్రామం నుంచి ఆత్మకూరు మండలం సిద్దరాంపురం గ్రామం వరకు బిటి రోడ్డు, అలాగే గ్రామంలో సిసి రోడ్లు పూర్తి అయిన శుభ సందర్భంగా శుక్రవారం సిసి రోడ్లను ప్రారంభించడానికి ఎంఎంహళ్లి గ్రామానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విచ్చేయనున్నట్లు గ్రామ తెలుగుదేశంపార్టీ నాయకులు గురువారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా తేదేపానాయకులు మాట్లాడుతూ.. దాదాపు రెండు కోట్ల రూపాయలతో సిసి రోడ్డు అభివృద్ధి పనులు జరిగాయని,నిర్మించిన రోడ్డును తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రారం భిస్తున్నట్లు తెలిపారు. కావున కూడేరు మండల వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రజా ప్రతినిధులు అధికారులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలనివారు కోరారు. ఈ సమావేశంలో కూడేరు మండల స్టోర్ డీలర్ సంఘం అధ్యక్షుడు పూజారి రాజు,మాజీ మండల కన్వీనర్ దేవేంద్ర, వన్నూరు స్వామి, అక్కులన్న, కొండ, టింగ్, పోతులూరి అక్కులన్న తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రసహాయకుల కమిటీ ఏర్పాటు

ఓబుళదేవరచెరువు, నవంబర్ 28, ప్రభాతవార్త : స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హమీ పథకం క్షేత్రసహాయకుల మండల కమిటీని గురువారం క్షేత్ర సహాయకులు ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షునిగా సన్నగాళ్ల రామాంజినేయులు, ఉపాధ్యక్షునిగా పీట్ల మనోహర్, ప్రధాన కార్యదర్శిగా ఉత్తప్పలను ఎన్నుకు న్నట్లు క్షేత్రసహా యకులు వెల్లడించారు. నూతన కార్యవర్గానికి ఏపిఓ సుధా కర్, టిఏలు రాజారెడ్డి, రాజేంద్ర, చంద్రారెడ్డి, హనుమంతరెడ్డితో పాటు సిఓలు నాగేంద్ర తదితరులు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో యఫ్ఏలు అక్కులప్ప, సుబ్బిరెడ్డి, శంకర్‌నాయక్, బాబు, వెంకట్రామిరెడ్డి, సుబ్బిరెడ్డి, రమేష్, నరేష్, గంగాద్రి, పూజారి రమణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఎఫ్ఏలు

రాజ్యసభ ప్యాన్ స్పీకర్ సుమిత్ర వాల్మీకి కలిసిన ఆంధ్రప్రదేశ్ ఏపి విబిఎస్ రాష్ట్ర నాయకులు

అనంతపురం అర్బన్, నవంబర్ 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర నాయకులు గురువారం ఢిల్లీలో రాజ్యసభ ప్యానల్ స్పీకరు సుచిత్ర వాల్మీకి కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి బోయల గిరిజన రిజర్వేషన్ పునరుద్ధరణ అంశం, వాల్మీకి సమస్యల గురించి చర్చించారు. ఆంధ్ర రాష్ట్ర వాల్మీకి బోఓయల గిరిజన రిజర్వేషన్ల అంశంలో ప్రాంతీయ వివక్షత తొలగించేలా ఎన్డీయే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చేయాలని కోరారు. వాల్మీకి బోయల సమస్యకు సంబంధించి సుమారు 3 గంటలు పైబడి చర్చించినట్లు తెలిపారు. ప్యానల్ స్పీకర్ సుమిత్ర మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయల ఎస్టి రిజర్వేషన్ అంశం గురించి కే ంద్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీకు న్యాయం చేసే విధంగా తమవంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్యానల్ స్పీకర్‌ను కలిసిన వారిలో ఎపివిబిఎస్‌రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ జక్కుల శ్రీనివాసరావు, సత్యసాయి జిల్లా అధ్యక్షులు కనుమప్రభాకర్, రాష్ట్ర ఎపివిబిఎస్ ఐటి ఇన్‌చార్జ్ ఉపేంద్ర, బోయ, ఆస్పరి మహేష్ తదితర వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్‌ను సన్మానించిన దళిత సంఘాల నాయకులు



బేకరీ గంగాధర్‌ను పూలమాలతో సన్మానిస్తున్న దళిత సంఘాల నాయకులు

కదిరి, నవంబర్ 28 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గానికి విచ్చేసినటువంటి రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ డైరెక్టర్‌బేకరీ గంగాధర్‌కు ధళిత సంఘాల నాయకులు చంద్రశేఖర్, రాజశేఖర్ బాబు, మహాజన జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు ఎల్లంరాజు ఆధ్వర్యంలో గురువారం స్థానిక రోడ్ల భవనాల అతిథి గృహంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర డైరెక్టర్‌గా ఎన్నికైన బేకరీ గంగాధర్ ఉద్యమ పనితీరును, ఆయనకు జాతి పట్ల ఉన్న అంకిత భావాన్ని వివరించారు. సత్యసాయి జిల్లాలోని మాదికులంతో గంగాధర్ సేవలను ఉపయోగించుకుని ఆర్థిక అభివృద్ధిలో ముందుకెళ్లాలని వారు సూచించారు. ఎస్సీ కార్పోరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్ డైరెక్టర్‌గా ఎన్నికవ్వడానికి తనకు సహకరించిన హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. తాను ఎమ్మార్పిఎస్‌లో 26 సంవత్సరాలు కాలం పనిచేసి తన సామాజిక వర్గానికి ఎన్నో సేవలు అందించా నన్నారు. జాతి కోసం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని ఈ సం దర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు రెడ్డప్ప, రాజు, గంగాధర, కళ్యాణ్, గోవింద నాయక్, భాస్కర్, రామకృష్ణలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై కొవ్వొత్తులతో అవగాహన ర్యాలీ

నల్లచెరువు, నవంబర్ 28 ప్రభాతవార్త:

నల్లచెరువు మండల కేంద్రంలోని గురువారం ఐసిడిఎస్ సిడిపిఓ గంగర త్నమ్మ, సూపర్వైజర్ రఫీవినీషా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అంగన్వాడీ కార్యకర్తలు, బాలికలను కలిసి సాయంకాలం కొవ్వొత్తులతో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ బాలల హక్కులు, వాటిపై అవగాహన కల్పిస్తూ విద్యార్థుల పట్ల బాల్య వివాహాలు, జరిగే అనర్థాలను తెలుసుకోవాలని, చిన్న వయస్సులో గర్భం దాల్చడం వల్ల తల్లి బిడ్డకు ప్రమాదం జరిగే సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, కనుక బాల్య వివాహాలు చేసుకోకూడదని, రోగ నిరోదక శక్తికి గురవుతారని తెలిపారు. అదే విధంగా బాలికలను రవాణా లైంగిక వేధింపులు చట్టాల అంశాలను బాలి కలకు తెలియజేశారు. బాలికల బాల్య వివాహాలను నిర్మూలిద్దాం అంటూ ప్రతిజ్ఞ చేయించారు. బాల్య వివాహాలు లేని సమాజా న్ని నిర్మిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఫాతిమా, సరస్వతి, సుగుణ, సుజాత, ఆక్కులమ్మ, రజియా, అంగన్వాడి సహాయకులు, బాలికలు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో ర్యాలీని నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు.

జాతీయ రహదారి పక్కన చెట్లు తొలగించండి.

- ప్రమాద అవకాశాలు ఎక్కువ

తనకల్లు, నవంబర్ 28 ప్రభాతవార్త:

తనకల్లు నుండి చీకటిమానపల్లి వరకు జాతీయ రహదారి పక్కన చెట్లను తొలగించాలంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు పక్కన కంపలు పెరిగి టర్నింగ్లు ఉన్నచోట గుబురుగా పెరిగాయని, ఎదుట వచ్చే వాహనాలు కనిపించకుండా ఉండడంతో ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే చాలా

04ATP28_04ATP28.qxd 28-11-2024 PM 11:15 Page 1

మహాత్మా జ్యోతిబా పూలే సూచించిన మార్గంలో చంద్రబాబు పాలన

- పూలే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడారు - స్త్రీలకు సమాన హక్కుల, విద్య ఉండాలని పరితపించారు - పూలే వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

పూలే విగ్రహానికి, చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యాలు

అనంతపురం అర్బన్, నవంబర్ 28 ప్రభాతవార్త

మహాత్మాజ్యోతిబా పూలే సూచించిన మార్గంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబుపాలన సాగుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెలే్య దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. పూలే 132వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జడ్పి కార్యాలయ ఆవరణంలో ఉన్న పూలే విగ్రహానికి మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్, కాలవ శ్రీనివాసులు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, ఆర్టిసి రీజనల్ చైర్మన్ పూల నాగరాజుతో కలిసి ఆయన నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మం లో జిల్లాలోని ప్రభుత్వాధికారులు, ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకు లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్యసావిత్రిభాయిని విద్యా వంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని కొనియాడారు. పూలే ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. పూలే స్ఫూర్తిగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

నగరంలోని పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించండి

- విద్యార్థుల సంఖ్యకనుగుణంగా తరగతి గదులు నిర్మించండి

- విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్‌కు దగ్గుపాటి విజ్ఞప్తి

అనంతపురం అర్బన్, నవంబర్ 28 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని పాఠవాలల్లో ఉన్న సమస్యల్ని పరిష్కరించాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్‌కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా ఆయనను అనంతపురం ఆర్డిటి అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నియోకవర్గంలో పాఠశాలల్లో ఉన్న సమస్యల్ని కోన శశిధర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న తరగతి గదులు, టాయిలెట్స్, తాగునీరు సమస్య ఉందన్నారు. అలాగే వస్తతి గృహాల్లో కూడా సమస్యలు ఉన్నాయన్నారు. ఉపాధ్యాయులకు గత ప్రభుత్వం విధించిన నిబంధనలతో చాలా ఇబ్బందులు పడ్డారని, వాటిని ఇప్పటికే సడలించారని, ఇంకా వారి సమస్యల్ని పరిష్కరించాలన్నారు. దీనిపై ప్రిన్సి పల్ సెక్రెటరీ కోన శశిధర్ సాను కూలంగా స్పందిం ఎమచారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే దగ్గు పాటి మాట్లాడుతూ.. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవ స్థలో అనేక మార్పులు వచ్చా యని ఇప్పుడు పాఠశాలల్లో ఉన్న సవ ఎస్యలు కూడా పరిష్కరిస్తున్నారన్నారు.

కోన శశిధర్‌తో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

కలం వీరులకు అండగా.. ఎమ్మెల్యే కందికుంట

- జర్నలిస్టుల సంక్షేమ నిధికి రూ.లక్ష విరాళం

కదిరి, నవంబర్ 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఏపియుడబ్ల్యూజే) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్షేమ నిధికి కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ రూ.లక్ష విరాళం అందజేశారు. గురువారం ఉదయం కదిరి పట్టణంలోని తన నివాసంలో ఏపియూడబ్ల్యూజే శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు సి.పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి డి.బాబు ఎమ్మెల్యేని కలిసి ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి వారు తీసుకెళ్లారు.

అనారోగ్య, ప్రమాద వశాత్తు జరిగే సంఘటనల నేపథ్యంలో బాధిత జర్నలిస్టు కుటుంబాలను ఆదుకోవాలన్న సంకల్పంతో ఏపియూడబ్ల్యూజే జిల్లా శాఖ ఆధ్వర్యంలో సహాయ నిధిని ఏర్పాటు చేసినట్లు యూనియన్ ప్రతినిధులు ఎమ్మెల్యేకి వివరించారు. తమవ ంతుగా విరాళం అందించాలని విన్నవించగా, ఎమ్మెల్యే కందికుంట సత్వ రమే మానవీయ దృక్పథంతో స్పందించి రూ.లక్ష విరాళాన్ని అక్కడికక్కడే ఏపియూడబ్ల్యూజే నాయకు లకు అందజేయడం విశేషం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ని త్యం సమాజ చైతన్యంకోసం శ్రమిస్తున్న జర్నలిస్టుల సం క్షేమం కోసం సహాయ నిధిని ఏర్పా టు చేయడం అభినందనీయమన్నారు. జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలకు ఎల్ల ప్పుడూ తన వంతు సహా య సహకారాలు అందిస్తాన న్నారు. ప్రసార, ప్రచార మాధ్య మాలు కేవలం సంచలన వార్తల కోసమే కాకుండా వాస్తవాలను ప్రజల ముందు ఉంచడానికి ప్రయత్నించాలని కోరా రు. ఈ సందర్భంగా జర్నలిస్టుల పట్ల మానవత్వంతో స్పందించిన ఎమ్మెల్యేకి ఏపియూడబ్ల్యూజే నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్ర మంలో సీనియర్ జర్నలిస్టులు ఫారూకీ తలారి నరసింహులు, డాక్టర్ ఉద్దండం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కందికుంటను సన్మానిస్తున్న ఏపియుడబ్ల్యూజే నాయకులు

ఆశాజ్యోతి స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు పూలే

- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

శింగనమల, నవంబర్ 28 ప్రభాతవార్త

ఆశాజ్యోతి స్ఫూర్తి ప్రధాత జ్యోతిరావుపూలే 134వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఆవరణంలో గురువారం బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి రాష్ట్ర ఆర్తిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమ ంలో రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, అనంతపురం ఎమ్మెల్యే దగు పాటి ప్రసాద్, జిల్లా టిడిపి అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, జిల్లా అధికారులు జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులు అర్పిం చారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి ..!

జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాజు,

మడకశిర టౌన్ నవంబర్ 28 ప్రభాతవార్త,

మడకశిర పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి వేడు కలు సంద ర్భంగా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే రాజు ఘనంగా నివాళులర్పిం చా రు ,గురువారం. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ:. భారతదేశ ంలో అక్షర జ్ఞానం అందరికీ కావాలని ఆకాంక్షించిన తొలి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రి బాయ్ కి చదువు చెప్పించి, ఆమెను తొలి మహిళా ఉపా ధ్యాయురాలిగా చేసిన ఘనత జ్యోతి రావు దక్కింది అన్నారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి న్యాయవాది రాధాకృష్ణ,కౌన్సిలర్లు వైస్ చైర్మన్ వెంకట లక్ష్మమ్మ, బలరాం, మేఘన రమేష్, ఉమా శంకర్ ,శ్రీనివాసులు, హనుమంతు,తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, నాయకులు . కార్యకర్తలు . తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా-మాజీ మంత్రి పల్లె

నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి పల్లె

నల్లమాడ, నవంబర్ 28 ప్రభాతవార్త, కష్టాల్లో ఉన్న టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు ఎల్లవేళలా వారి అండగా ఉంటానని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కొండకిందతాండాలో టీడీపీ కార్యకర్త లక్ష్మీపతినాయక్ తండ్రి నానెనాయక్ మృతిచెందిన విషయాన్ని తెలుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆ కుటుంబాన్ని గురువారం పరామర్శించి ఓదార్చారు. నానె అంత్యక్రియల్లో పాల్గొని ఆ కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా పల్లెరఘునాథరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఎళ్ళవేళలా అండగా నిలిచిన టిడీపీ కార్యకర్తల కుటుంబాలకు రుణపడి ఉంటానన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా అది నా ఇంటి సమస్యగా భావించి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడానికి అన్నివేళలా ముందుంటానని ఆయన తెలిపారు. ఈ కార్ యక్రమంలో కన్వీనర్ శంకర తో పాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిలో తాడిపత్రిని నెంబర్- I స్థానంలో నిలుపుదాం

- ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

సమావేశంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి మాట్లాడుతున్న దృశ్యం

పాల్గొన్న అధికారులు

తాడిపత్రిటౌన్, నవంబర్ 28 ప్రభాతవార్త

అభివృద్ధిలో తాడిపత్రిని నెంబర్-1 స్థానంలో నిలుపుదామని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రి పట్టణంలోని జె.సి నివాసంలో గురువారం మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రి నియోజకవర్గంలోని పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్లు, ఎంపిడిఒలు, ఇఒఆర్‌డిలు, పంచాయతీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి నియోజకవర్గం పరిధిలో పరిపాలన, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటికి అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి మాట్లాడుతూ అధికారులందరూ సమిష్టిగా కృషి చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కావునా ఎమ్మెల్యేగా తాను అధికారులకు అండగా వుంటానని అధికారులు నియోజకవర్గం అభివృద్ధిలో తనకు అండగా వుండాలని కోరారు. తాడిపత్రిని రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్న తనకు అధికారులు అందరూ సహకరించాలని కోరారు. గ్రామాల్లో కిందిస్థాయి అధికారులు సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియచేయాలని, ఉన్నతాధికారులు తన దృష్టికి తెచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ప్రత్యేకంగా గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యని పరిష్కరించడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ఎమ్మెల్యే జె.సి అధికారులకు సూచించారు. అంతేకాకుండా తాగునీటికి సంబంధించి నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు మరమ్మతులు పూర్తి చేయడం వల్ల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయవచ్చన్నారు. సిబ్బంది కొరత వున్న చోట్ల అభివృద్ధికి ఆటంకం ఏర్పడకుండా ప్రత్నామ్యాయ ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. సమావేశం అనంతరం అధికారులకు విందు భోజనం ఏర్పాటు చేశారు.

సమర్థవంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు

- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తి, నవంబర్ 28, ప్రభాతవార్త

సాగునీటి సంఘ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వ హించడానికి చర్యలు చేపడు తున్నట్లు జిల్లా కలెక్టర్ టీ.ఎస్. చేతన్ నీటి పారుదల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్ర సాద్ కు వివరించారు. గురువా రం అన్ని జిల్లాల కలెక్టర్లతో స్పె షల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ సాగునీటి సంఘాల ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కొన్ని సూచనలు జారీ చేశారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాగునీటి సంఘాలకు ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ఆమోదం తెలిపిం న్నారు. జిల్లాస్థాయిలో మైనర్ ఇరిగేషన్ 214 సంఘాలు ఉన్నాయని, మీడియం ఇరిగేషన్ సంఘాలు 16 ఉన్నాయని మొత్తం 230 సంఘాలు ఉన్నాయని తెలిపారు. డిసెంబర్ నెల 5వ తేదీన నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని, సాగు నీటి సంఘాలకు 8వ తేదీన ఎన్నికలు జరుగుతా యన్నారు. ప్రాజెక్టు కమిటీలకు 14న ఎలక్షన్ జరుగుతుందని, సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఇంజనీర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ్ సారథి, ఉప కార్యనిర్వ హక ఇంజనీర్ గంగాధ్రి, ఏఈఈ జమునా బాయ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా ఫెర్టిలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ఆసుపత్రిని ప్రారంభిస్తున్న దృశ్యం

శింగనమల, నవంబర్ 28 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని సాయినగర్‌లో రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కోడలు ఇందిరా ఫెర్టిలిటీ, ఐవిఎఫ్ ఆసుపరతి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అనంతపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరిలతోపాటు ఎమ్మెల్యేబండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఎండికు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

30న రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేమకల్లులో పర్యటన

మొదటిపేజి తరువాయి... నిర్వహించాలన్నారు. హెలిప్యాడ్ వద్ద ఆర్‌అండ్‌బి అధికారులు బ్యారికేడ్లను ఏర్పాటు చేయాలన్నారు. హెలిప్యాడ్ నుండి వెళ్లే రూట్‌మ్యాప్‌లను పక్కాగా సిద్ధం చేయాలన్నారు. సౌండ్ సిస్టం, ఎల్ఇడి స్క్రీన్స్ ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని సమాచారశాఖ అధికారికి, శానిటేషన్ నిర్వహణపై మున్సిపల్ కమీషనర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అత్యవసర పరిస్థితిని దృష్టిలో వుంచుకుని అత్యవసర సేవలకు డాక్టర్లు, వైద్య సిబ్బందిని అందుబాటులో వుండాలని, మెడికల్ క్యాంపు ఏర్పాటు, అగ్నిమాపక వాహనము ఏర్పాటు చేయాలని, నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల రాకపోకలకు అసౌకర్యం కలిగించకుండా హంగు, ఆర్భాటాలకు పోకుండా సజావుగా గ్రామసభను నిర్వహించే విధంగా చూడాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీఒ వసంతబాబు, జెడ్‌పి సిఇఒ వెంకటసుబ్బయ్య, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్, సర్వే ఏడి రూప్లనాయక్, అనంతపురం మున్సిపల్ కమీషనర్ నాగరాజు, డిఐపిఆర్ఒ గురుస్వామిశెట్టి, బొమ్మనహాల్ తహశీల్దార్, ఎంపిడిఒ, పోలీస్, వైద్య, ఆర్‌అండ్‌బి, ఆర్‌డబ్ల్యుఎస్, అగ్నిమాపక, ఫారెస్ట్, పంచాయతీరాజ్‌శాఖ అధికారులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఏర్పాట్లపై ఆరా తీస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్‌పి

సమాజంలో మార్పునకు శ్రీకారం చుట్టిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే

మొదటిపేజి తరువాయి... ప్రయాణాన్ని ప్రారంభించారన్నారు. ఆ రోజుల్లో ఎవరైతే తన భర్తను పోగొట్టుకున్నారో వితంతువులుగా మిగిలారో వాళ్లతో తన సంస్కరణలను మొదలు పెట్టి చివరకు సమాజంలో వేర్పాటుగా చూస్తున్న దానిని తొలగించే మార్పునకు శ్రీకారం చుట్టిన మహనీయుడు జ్యోతిబా పూలే అన్నారు. రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. సమాజంలో సామాజిక అంతరాలు తొలగించేంఉదకు దేశంలో మొట్టమొదటిసారి ప్రయత్నం చేసిన మహనీయుడు మహాత్మాజ్యోతిబా పూలే అని పేర్కొన్నారు. ఆరోజుల్లోనే పూలే సతీమణి సావిత్రిబాయి పూలేని దేశంలోనే మొట్టమొదటి మహజాతి ఉపాధ్యాయురాలుగా మార్చి మహిళల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ డిడి కుష్భూకొఠారి, బిసి కార్పోరేషన్ ఈడి సుబ్రహ్మణ్యం, బిసి రె సిడెన్షియల్ స్కూల్స్ జిల్లా కన్వీనర్ సంగీతకుమారి, అనంతపురం అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సుభాషిని, జిల్లా కార్యాలయం పర్యవేక్షకులు నాగరత్నమ్మ, బిసి హాస్టల్ వార్డెన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్, జిల్లా అధ్యక్షులు మారుతి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సుజాత, రాజశేఖర్‌నాయుడుతోపాటు పలువురు వార్డెన్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.